లోక్‌సభ స్పీకర్.. హోదాలో సీజేఐకు సమానం

స్పీకర్ వ్యవస్థ

ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ ప్రతీక. లోక్‌సభ, రాజ్యసభ నిర్వహణ కోసం కొన్ని ప్రత్యేక ఏర్పాట్లను రాజ్యాంగ నిర్మాతలు చేశారు. పార్లమెంట్ నిర్వహణ అనేది అత్యంత కీలకమైన అంశం. దీన్ని సక్రమంగా నడపటానికి ఏర్పడ్డ వ్యవస్థల్లో ముఖ్యమైనది స్పీకర్/డిప్యూటీ స్పీకర్. కొత్తగా ఏర్పడ్డ 18వ లోక్‌సభ సభ్యులు ఈ నెల 24న ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంలో స్పీకర్, ప్రొటెం స్పీకర్ తదితర అంశాల గురించి తెలుసుకుందాం....



స్పీకర్

- భారత ప్రభుత్వ చట్టం (1919) మొదటిసారిగా కేంద్ర శాసనసభా కార్యకలాపాల నిర్వహణకుగాను స్పీకర్/డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రవేశపెట్టింది.
- 1919 చట్టం ప్రకారం స్పీకర్‌ను నాలుగు సంవత్సరాల కాలానికి గవర్నర్ జనరల్ నియమించేవారు. ఆ సమయంలో స్పీకర్‌ను కేంద్ర శాసన సభ అధ్యక్షుడిగా పిలిచేవారు. అలా మొదటిసారి స్పీకర్ పదవికి సర్ ఫ్రెడరిక్ వైట్ నియమితులయ్యారు.
- సర్ ఫ్రెడరిక్ (19121-25) తర్వాత కాలక్రమేణా కేంద్ర శాసన సభ తన అధ్యక్షుడిని తానే ఎన్నుకోవడం ప్రారంభించింది. ఫ్రెడరిక్ తర్వాత ఎన్నిక ద్వారా అధ్యక్షునిగా (స్పీకర్‌గా) ఎన్నికయ్యింది విఠల్‌భాయ్ పటేల్ (1925-30)
- 1935 భారత ప్రభుత్వ చట్టం కేంద్ర శాసనసభ అధ్యక్షుడు అనే పదాన్ని స్పీకర్‌గా మార్చింది
- 1946-49 మధ్య కాలంలో రాజ్యాంగ సభ స్పీకర్ పదవిని రద్దు చేసింది.
- 1946-49 మధ్య కాలంలో ఇండియన్ డొమినియన్ శాసన నిర్మాణ అంగంగా పని చేసింది. దీనికి అధ్యక్షత వహించినది జీవీ మౌలాంకర్. ఈయన 1946 నుంచి 1947 ఆగస్టు 15 వరకు తాత్కాలిక పార్లమెంట్ స్పీకర్‌గా, 1949 నవంబర్ 26 నుంచి 1952 వరకు స్పీకర్‌గా వ్యవహరించారు.
- స్వతంత్ర భారత్‌లో మొదటి స్పీకర్‌గా గణేష్ వాసుదేవ మౌలాంకర్ (1952, మే 15 నుంచి 1956, ఫిబ్రవరి 27 వరకు) వ్యవహరించారు.
- స్వతంత్ర భారత్‌లో మొదటి డిప్యూటీ స్పీకర్‌గా అనంతశయనం అయ్యంగార్ వ్యవహరించారు

లోక్‌సభ స్పీకర్ పదవి బ్రిటిష్ కామన్స్ సభ స్పీకర్ పదవిని పోలి ఉంటుంది. భారత రాజ్యాంగంలో 93-97 వరకు గల ఐదు ప్రకరణలు లోక్‌సభ స్పీకర్ పదవిని గురించి పేర్కొంటున్నాయి

ప్రకరణ 93

- ఈ ప్రకరణ ప్రకారం లోక్‌సభ ఏర్పాటైన వెంటనే వీలైనంత త్వరగా లోక్‌సభ సభ్యులు స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను ఎన్నుకోవాలి. వీరు లోక్‌సభ సభ్యులై ఉండాలి. ఎన్నిక తేదీని రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

ప్రొటెం స్పీకర్ (తాత్కాలిక స్పీకర్)

- Speaker Pro-tem
- Pro-tem అనే లాటిన్ పదానికి అర్థం 'For the time being'
- సాధారణంగా ఎన్నికలు ముగిసిన తర్వాత లోక్‌సభ మొదటి సమావేశానికి స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు ఖాళీగా ఉంటాయి. కాబట్టి ఈ సందర్భంలో లోక్‌సభకు అధ్యక్షత వహించడానికి ప్రధాని సూచించిన వ్యక్తిని రాష్ట్రపతి తాత్కాలిక స్పీకర్‌గా నియమిస్తారు.
- సాధారణంగా ప్రొటెం స్పీకర్ ఇతర సభ్యులందరిలో అంటే లోక్ సభలో సీనియర్ అయి ఉంటాడు.
- 18వ లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్ (బీజేపీ- కటక్ ఎంపీ) వ్యవహరించనున్నారు.
- లోక్‌సభ మొదటి సమావేశాన్ని రాష్ట్రపతి ఏర్పాటు చేస్తారు. దీనికి ప్రొటెం స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు.
- ప్రొటెం స్పీకర్ ప్రధాన బాధ్యత కొత్తగా ఎంపికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించడం, కొత్త స్పీకర్ ఎన్నికను నిర్వహించడం చేస్తారు.
- తాత్కాలిక స్పీకర్ అంటే ప్రొటెం స్పీకర్‌కు కూడా స్పీకర్‌కు ఉన్న అన్ని అధికారాలు ఉంటాయి.

నోట్: స్పీకర్ ప్రాథమికంగా లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేస్తాడు. స్పీకర్ హోదాకి ప్రమాణ స్వీకారం లేదు.

- సభ్యుల ప్రమాణ స్వీకారం గురించి మూడో షెడ్యూల్‌లో పేర్కొన్నారు.
- స్పీకర్ ప్రొటెం గురించి రాజ్యాంగంలో ఎక్కడ పేర్కొనలేదు.
- ప్రొటెం స్పీకర్ అనే దాన్ని 'హ్యాండ్ బుక్ ఆఫ్ వర్కింగ్ మినిస్ట్రీ ఆఫ్ పార్లమెంటరీ అఫైర్స్'లో ఉంది.
- ఆర్టికల్ 94లో స్పీకర్ గురించి పేర్కొంది. కొత్త లోక్‌సభ ఏర్పాటైన వరకు పాత స్పీకరే స్పీకర్‌గా ఉంటారు.

నోట్: మొదటి లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా జీవీ మౌలాంకర్ వ్యవహరించారు. 17వ లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా బీజేపీకి చెందిన వీరేంద్రకుమార్ వ్యవహరించారు.

నోట్: ఆర్టికల్ 95(1) ప్రకారం రాష్ట్రపతి ప్రొటెం స్పీకర్‌ను నియమిస్తున్నారు.

- ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ సభ్యుడినే నియమించాలని రాజ్యాంగంలో పేర్కొనలేదు.
- ప్రొటెం స్పీకర్ చేత రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

స్పీకర్ అధికారాలు & విధులు

- స్పీకర్‌కు అధికారాలు, విధులు మూడు విభిన్నమైన ఆధారాల నుంచి కల్పించారు. అవి..

1) భారత రాజ్యాంగం
2) లోక్‌సభ కార్యకలాపాల నిర్వహణ, ప్రక్రియ నియమాలు
3) పార్లమెంటరీ కన్వెన్షన్స్

- లోక్‌సభకు కస్టోడియన్‌గా వ్యవహరిస్తారు.
- లోక్‌సభా సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. సభా కార్యక్రమాలను హుందాగా, సమర్థవంతంగా నిర్వహిస్తారు.
- ఒక బిల్లుపై సమానమైన ఓట్లు వచ్చినప్పుడు నిర్ణాయక ఓటు వేస్తారు.
- లోక్‌సభ, రాజ్యసభల ఉమ్మడి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.
- ఒక బిల్లు ఆర్థిక బిల్లా లేదా సాధారణ బిల్లా అనేది నిర్ణయిస్తారు.
- లోక్‌సభ సభా నాయకుడు ప్రత్యేకంగా కోరినప్పుడు లోక్‌సభ రహస్య సమావేశం ఏర్పాటు చేస్తారు.
- పార్టీ ఫిరాయింపుల చట్టం ఆధారంగా పార్టీ ఫిరాయించిన లోక్‌సభ సభ్యులను అనర్హులుగా ప్రకటిస్తారు.
- పార్లమెంట్ కమిటీలకు అధ్యక్షులను నియమిస్తాడు.
- బీఏసీ, రూల్స్ కమిటీ, జనరల్ పర్పస్ కమిటీలకు అధ్యక్షత వహిస్తారు.
- కోరం లేనపుడు ప్రకరణ 100 (4) ప్రకారం లోక్‌సభను వాయిదా వేస్తారు.

నోట్: పార్లమెంట్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనల్లో లోక్‌సభ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి స్పీకర్ అధికారాలను రూల్- 349, 350, 351, 352, 354, 357, 371,373, 374, 374.4లలో పేర్కొన్నారు.

- 374.4ను 13వ లోక్‌సభ కాలంలోనే లోక్‌సభ నియమావళిలో చేర్చారు.

రాజ్యసభ

- రాజ్యసభ మొదటి చైర్మన్ - సర్వేపల్లి రాధాకృష్ణన్
- రాజ్యసభ మొదటి డిప్యూటీ చైర్మన్- కృష్ణమూర్తి రావ్
- అతి ఎక్కువకాలం చైర్మన్‌గా పనిచేసినది - సర్వేపల్లి రాధాకృష్ణన్, హమీద్ అన్సారీ
- అతి ఎక్కువ కాలం డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసింది - నజ్మా హెప్తుల్లా (17 సంవత్సరాలు)
- అతి తక్కువ కాలం చైర్మన్‌గా పనిచేసింది - వీవీ గిరి (రెండేండ్లు)
- అతి తక్కువ కాలం డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసింది - ఎంఏ జాకబ్ (8 నెలలు)
- తెలుగు రాష్ట్రాల నుంచి చైర్మన్‌గా పని చేసింది - వెంకయ్యనాయుడు
- డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసిన మహిళలు (వరుసగా)- వీ ఆల్వా, నజ్మా హెప్తుల్లా, ప్రతిభా పాటిల్

గమనిక: స్పీకర్ నిర్ణయాన్ని న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు. అయితే సుప్రీంకోర్టు ''ఖైటో హోలో హాన్ వర్సెస్ జైచిలు'' కేసులో (1992) లో తీర్పునిస్తూ స్పీకర్ రాజకీయ దురుద్దేశంతో ఏదైనా నిర్ణయం తీసుకుంటే దాన్ని న్యాయస్థానంలో ప్రశ్నించవచ్చు

స్పీకర్ హోదా

- పార్లమెంటరీ ప్రభుత్వంలో స్పీకర్ చాలా ప్రధానమైన స్థానాన్ని కలిగి ఉంటారు.
- స్పీకర్ లోక్‌సభకు 'మౌత్ పీస్'గా వ్యవహరిస్తారు.
- లోక్‌సభ ముఖ్యప్రతినిధి, లోక్‌సభ అధిపతి
- లోక్‌సభలో ప్రథమ సభ్యుడు.
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమాన హోదాను కలిగి ఉంటారు.
- లోక్‌సభ సభ్యుల అధికారాలను, హక్కులను కాపాడుతారు.
- లోక్‌సభ వ్యవహారాల్లో అంతిమ నిర్ణయాధికారం స్పీకర్‌దే.

ఆర్టికల్ 94

- స్పీకర్, డిప్యూటీ స్పీకర్ లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోతే, వారు తమ పదవులను వదులుకోవాల్సి ఉంటుంది.
- డిప్యూటీ స్పీకర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయడం ద్వారా స్పీకర్ తన పదవికి రాజీనామా చేయవచ్చు. అదేవిధంగా స్పీకర్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేయడం ద్వారా డిప్యూటీ స్పీకర్ తన పదవికి రాజీనామా చేయవచ్చు.
- లోక్‌సభ సభ్యులు 14 రోజుల ముందు నోటీసు ఇచ్చి ఒక తీర్మానం ద్వారా స్పీకర్/డిప్యూటీ స్పీకర్‌లను వారి పదవుల నుంచి తొలిగించవచ్చు. అయితే లోక్‌సభ మొత్తం సభ్యుల్లో సాధారణ మెజారిటీ ద్వారా ఆ తీర్మానం ఆమోదించాలి.
- లోక్‌సభ రద్దయినప్పుడు స్పీకర్ తన పదవికి రాజీనామా చేయనవసరం లేదు. తిరిగి లోక్‌సభ ఏర్పడి, మొదటి సమావేశం అయ్యేవరకు స్పీకర్ తన పదవిలో కొనసాగవచ్చు.
- స్పీకర్ సభకు అధ్యక్షత వహించినప్పుడు డిప్యూటీ స్పీకర్‌ను సాధారణ సభ్యునిగానే పరిగణిస్తారు.
- స్పీకర్ పదవి ఖాళీ అయినప్పుడు లేదా విధులకు హాజరుకానప్పుడు డిప్యూటీ స్పీకర్ విధులు నిర్వహిస్తారు. ఈ సందర్భంలో స్పీకర్‌కు ఉండే అన్ని అధికారాలు డిప్యూటీ స్పీకర్‌కు కూడా ఉంటాయి.

డిప్యూటీ స్పీకర్

- డిప్యూటీ స్పీకర్ ఎన్నికను స్పీకర్ నిర్ణయిస్తారు. ఎన్నిక తేదీని కూడా స్పీకరే నిర్ణయిస్తారు. అంటే స్పీకర్ ఎన్నిక తర్వాతే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది.
- 10వ లోక్‌సభ కాలం వరకు స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఒకే అధికార పార్టీకి చెందినవారై ఉండేవారు. కానీ 11వ లోక్‌సభ కాలం నుంచి స్పీకర్ అధికార పార్టీకి, డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్ష పార్టీకి చెంది ఉండాలనే సంప్రదాయం ప్రారంభమైంది.
- స్పీకర్ లేకుంటే డిప్యూటీ స్పీకర్ లోక్‌సభను నిర్వహిస్తారు. ఒకవేళ ఇద్దరు అందుబాటులో లేకుంటే లోక్‌సభలోని ఒక సభ్యుడిని స్పీకర్ విధులు నిర్వహించడానికి రాష్ట్రపతి నియమిస్తారు.

నోట్: జనతా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నీలం సంజీవరెడ్డి స్పీకర్ పదవికి ఎన్నిక కావడంతో రాజకీయ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకొని రాజకీయాలకు అతీతంగా వ్యవహరించారు. మిగిలిన వారెవరూ ఇలా చేయలేదు.

- స్పీకర్ పదవికి ఎన్నికైన తర్వాత తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని రాజ్యాంగంలో ఎక్కడా పేర్కొనలేదు.

నోట్: ఇప్పటి వరకు భారత పార్లమెంట్ చరిత్రలో లోక్‌సభ స్పీకర్ అయిన ప్రతిపక్ష నేత సోమనాథ్ ఛటర్జీ ఒక్కరే.

మీకు తెలుసా

- లోక్‌సభ స్పీకర్ సభలో ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు అతన్ని ఆపి, మరొక సభ్యున్ని మాట్లాడమని అడగటాన్ని 'Yielding the Floor' అంటారు.
- బ్రిటన్‌లో స్పీకర్ ఏ పార్టీకి చెంది ఉండరు. కారణం ఒక సభ్యుడు స్పీకర్‌గా పదవి పొందిన తర్వాత తన పార్టీకి రాజీనామా చేసి రాజకీయంగా తటస్థంగా ఉంటాడు

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్ఏఎల్‌లో..

బెంగళూరులోని సీఎస్ఐఆర్-నేషనల్ ఏరోస్పేస్ ల్యాబొరేటరీస్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 74
- **పోస్టులు:** సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** జూన్ 25, 26, 28, జూలై 1, 2, 4
- **వెబ్‌సైట్:** https://www.nal.res.in

ఇన్‌కాయిస్‌లో..

ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఇన్‌కాయిస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 3
- **పోస్టులు:** సైంటిస్ట్ ఎఫ్, సైంటిస్ట్ ఈ, సైంటిస్ట్ సీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** https://vacancies.incois.gov.in

అటామిక్ ఎనర్జీలో...

అటామిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ పరిధిలోని స్కూల్స్/కాలేజీల్లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** జూనియర్ ట్రాన్స్‌లేటర్ ఆఫీసర్, ప్రిన్స్‌పాల్, స్పెషల్ ఎడ్యుకేటర్
- దరఖాస్తు, ఎంపిక, చివరితేదీ తదితర వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.aees.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

మీకు తెలుసా

- AWPO - Army Welfare Placements Organisation
- DARPG - Department of Administrative Reforms and Public Grievances
- DPIIT - Department for Promotion of Industry and Internal Trade
- IEEFA - Institute for Energy Economics and Financial Analysis
- SAT - Securities Appellate Tribunal
- SMART - Supersonic Missile - Assisted Release of Torpedo

ముఖ్యతేదీలు - జూలై 2024

జాతీయం

- జూలై 1- డాక్టర్స్ డే
- జూలై 26- కార్గిల్ విక్టరీ డే

అంతర్జాతీయం

- జూలై 2 - ప్రపంచ యూఎఫ్‌వో రోజు
- జూలై 4 - అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం
- జూలై 6- అంతర్జాతీయ కో-ఆపరేటివ్స్ దినోత్సవం
- జూలై 11- ప్రపంచ జనాభా దినోత్సవం
- జూలై 12- ప్రపంచ మలాలా దినోత్సవం
- జూలై 15- ప్రపంచ యువకుల సృజనాత్మక దినోత్సవం (వరల్డ్ యూత్ స్కిల్ డే)
- జూలై 17- వరల్డ్ డే ఫర్ ఇంటర్నేషనల్ జస్టిస్
- జూలై 18- మండేలా దినోత్సవం
- జూలై 28- ప్రపంచ హెపటైటిస్ రోజు

బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన మొదటి భారతీయుడు?

'ఒక దేశం లేదా రాజ్యంలోని ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే సర్వోన్నత శాసనం లేదా మౌళిక చట్టాన్నే రాజ్యాంగంగా' నిర్వచిస్తారు- గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్

1. Constitution అనే ఇంగ్లీష్ పదం 'Constitutio' అనే పదం నుంచి ఆవిర్భవించింది. ఇది ఏ భాషా పదం?
   1) గ్రీకు 2) లాటిన్
   3) ఫ్రెంచ్ 4) ఇంగ్లీష్
2. ప్రపంచంలో మొట్టమొదటి, అతిచిన్న, అత్యంత దృఢమైన రాజ్యాంగం?
   1) భారత్ 2) ఇంగ్లండ్
   3) అమెరికా 4) గ్రీక్
3. ప్రభుత్వ స్వరూపాన్ని, అది పనిచేసే విధానాన్ని తెలిపే నిర్దిష్ట నియమాల సముదాయమే రాజ్యాంగం అని పేర్కొన్నది ఎవరు? 3
   1) సోక్రటీస్ 2) అరిస్టాటిల్
   3) లార్డ్ బ్రైస్ 4) గిల్‌క్రిస్ట్
4. రాజ్యాంగతావాదాన్ని మొట్టమొదట ఏ కేసులో సుప్రీంకోర్టు గుర్తించింది?
   1) కేశవానంద భారతి కేసు
   2) రామేశ్వర్ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా
   3) ఐఆర్ కోయిలో Vs స్టేట్ ఆఫ్ తమిళనాడు 4) పైవేవీ కాదు
5. రాజ్యాంగతావాదం అనేది చట్టపరమైన సూత్రం అని సుప్రీంకోర్టు నిర్ధారించింది ?
   1) కేశవానంద భారతి కేసు
   2) రామేశ్వర్ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా
   3) ఐఆర్ కోయిలో Vs స్టేట్ ఆఫ్ తమిళనాడు
   4) పైవేవీ కాదు
6. ఏ చట్టం ప్రకారం బెంగాల్ గవర్నర్ హోదాను 'గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్'గా నామకరణం చేశారు?
   1) రెగ్యులేటింగ్ చట్టం-1773
   2) సవరణ చట్టం-1781
   3) పిట్స్ ఇండియా చట్టం-1784
   4) పైవేవీ కాదు
7. రెగ్యులేటింగ్ చట్టం ద్వారా మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్‌గా నియమితులైన వారు?
   1) లార్డ్ డల్హౌసి
   2) వారెన్ హేస్టింగ్స్
   3) జాన్ క్లావెరింగ్
   4) జార్జ్ మాన్‌సన్
8. 1774లో ఒక ప్రధాన న్యాయమూర్తి, ముగ్గురు ఇతర న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టును బ్రిటిషర్లు ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) కలకత్తా 2) ఢిల్లీ
   3) మద్రాస్ 4) బొంబాయి
9. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరించడం కోసం చేసిన సవరణ చట్టం-1781 కి మరో పేరు?
   1) యాక్ట్ ఆఫ్ కొరిండం
   2) యాక్ట్ ఆఫ్ సెటిల్‌మెంట్
   3) పిట్స్ ఇండియా
   4) ఏదీకాదు
10. బ్రిటిష్ ప్రభుత్వం మొదటిసారి భారతదేశంలో 'బ్రిటిష్ పాలిత రాష్ట్రాలు' అనే అంశాన్ని ఏ చట్టం ద్వారా ప్రస్తావించింది?
    1) పిట్స్ ఇండియా చట్టం-1784
    2) యాక్ట్ ఆఫ్ సెటిల్‌మెంట్-1781
    3) రెగ్యులేటింగ్ చట్టం
    4) పైవన్నీ
11. పిట్స్ ఇండియా చట్టం-1784ను భారత దేశంలో కొల్లగొట్టిన ధనాన్ని పంచుకోవడానికి చేసిన చట్టంగా పేర్కొన్నవారు?
    1) కార్ల్ మార్క్స్
    2) ఫ్రెడరిక్ ఏంగెల్స్
    3) దాదాభాయ్ నౌరోజీ 4) 1, 2
12. ఏ చట్టం ప్రకారం భారత్‌లోని మున్సిపాలిటీలకు చట్టబద్ధత కల్పించారు?
    1) రెగ్యులేటింగ్ చట్టం
    2) పిట్స్ ఇండియా చట్టం
    3) చార్టర్ చట్టం- 1793
    4) ఏదీకాదు
13. ఇండియాలో ఏర్పాటైన మొదటి మున్సిపాలిటీ ?
    1) కలకత్తా మున్సిపాలిటీ
    2) బొంబాయి మున్సిపాలిటీ
    3) ఢిల్లీ మున్సిపాలిటీ
    4) మద్రాస్ మున్సిపాలిటీ
14. ఏ చట్టం ద్వారా బెంగాల్ గవర్నర్ జనరల్ పదవిని 'గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా'గా మార్చారు?
    1) చార్టర్ చట్టం-1833
    2) చార్టర్ చట్టం-1813
    3) చార్టర్ చట్టం-1793
    4) ఏదీకాదు

15. బ్రిటిష్ పాలనా కాలంలో దేశంలో మొదటి లా కమిషన్ చైర్మన్ ఎవరు?
    1) లార్డ్ మెకాలే 2) లార్డ్ డల్హౌసి
    3) వారెన్ హేస్టింగ్స్
    4) ఎవరూ కాదు
16. భారత ప్రభుత్వ చట్టం-1858ని 'భారత ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు మాగ్నాకార్టా' వంటిదిగా అభివర్ణించింది?
    1) టీ బీ మెకాలే
    2) విక్టోరియా మహారాణి
    3) లార్డ్ డల్హౌసి 4) ఎవరూ కాదు
17. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన మొదటి భారతీయుడు?
    1) దాదాభాయ్ నౌరోజీ
    2) సురేంద్రనాథ్ బెనర్జీ
    3) ఫిరోజ్ షా మెహతా
    4) రాస్‌బిహారీ ఘోష్
18. భారతదేశంలో ప్రత్యక్ష ఎన్నికలు ఏ చట్టం ద్వారా ప్రారంభమయ్యాయి?
    1) కౌన్సిల్ చట్టం-1892
    2) కౌన్సిల్ చట్టం-1909
    3) కౌన్సిల్ చట్టం-1861
    4) ఏదీకాదు
19. మత నియోజక గణాల పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?
    1) లార్డ్ మింటో 2) లార్డ్ రిప్పన్
    3) లార్డ్ మార్లే 4) ఎవరూ కాదు
20. రాష్ట్ర స్థాయిలో ద్వంద్వపాలనను ఏ చట్టం ద్వారా ప్రవేశపెట్టారు ?
    1) భారత ప్రభుత్వ చట్టం-1919
    2) భారత ప్రభుత్వ చట్టం-1935
    3) కౌన్సిల్ చట్టం-1909
    4) కౌన్సిల్ చట్టం-1892
21. భారత ప్రభుత్వ చట్టం-1919ని రూపొందించడంలో కీలక పాత్రను పోషించింది ఎవరు?
    1) లార్డ్ మాంటెగ్
    2) వైస్రాయ్ ఛేమ్స్‌ఫర్డ్
    3) 1, 2 4) ఎవరూ కాదు
22. ప్రభుత్వ ఖాతాల సంఘం (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ)ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1919 2) 1921
    3) 1920 4) 1923
23. ఏ కమిటీ సూచన మేరకు 1921లో సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను వేరు చేశారు ?
    1) అక్వర్త్ కమిటీ 2) ఉడ్‌వర్త్ కమిటీ
    3) లార్డ్ మాంటెగ్ 4) హార్‌కోర్ట్ బట్లర్
24. సైమన్ కమిషన్‌ను 1927లో ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వ చట్టం 1919 అమలు పరిశీలన, నూతన రాజ్యాంగ సంస్కరణలు చేపట్టాల్సిన ఆవశ్యకతలపై దీన్ని ఏర్పాటు చేశారు. దీనికి గల మరో పేరు?
    1) ఇండియా స్టాట్యూటరీ కమిషన్

    2) వైట్ కమిషన్
    3) 1, 2 4) ఏదీకాదు
25. సైమన్ కమిషన్ (1927) భారతదేశంలో ఎన్నిసార్లు పర్యటించింది?
    1) రెండుసార్లు 2) మూడుసార్లు
    3) ఒక్కసారి 4) నాలుగుసార్లు
26. సైమన్ కమిషన్ నియామకం పుండుపైన కారం చల్లినట్లుంది అని పేర్కొన్నది ఎవరు?
    1) లార్డ్ రిప్పన్
    2) రెజినాల్డ్ కూప్‌లాండ్
    3) అనీ బీసెంట్ 4) మోతీలాల్ నెహ్రూ
27. సైమన్ కమిషన్ నియామకం 'Lacking of Imagination' అని అన్నది ఎవరు?
    1) లార్డ్ రిప్పన్
    2) రెజినాల్డ్ కూప్‌లాండ్
    3) అనీ బీసెంట్
    4) మోతీలాల్ నెహ్రూ
28. దీపావళి ప్రకటన (1929, అక్టోబర్ 31) ను ఎవరు జారీ చేశారు?
    1) లార్డ్ ఇర్విన్ 2) లార్డ్ రిప్పన్
    3) లార్డ్ డల్హౌసి 4) పై అందరూ
29. మొదటి రౌండ్ టేబుల్ సమావేశం 1930, నవంబర్ 12 నుంచి 1931, జనవరి 19 వరకు జరిగాయి. దీనికి హాజరైన ప్రతినిధుల సంఖ్య ఎంత?
    1) 100 2) 89 3) 98 4) 99
30. రెండో రౌండ్ టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ తరపున హాజరైన ప్రతినిధి ఎవరు?
    1) మోతీలాల్ నెహ్రూ
    2) జవహర్‌లాల్ నెహ్రూ
    3) గాంధీజీ 4) పై అందరూ
31. 1932లో పూనా ఒప్పందం ఎవరెవరి మధ్య జరిగింది ?
    1) గాంధీ, నెహ్రూ
    2) గాంధీ, రాజాజీ
    3) గాంధీ, అంబేద్కర్
    4) అంబేద్కర్, రాజాజీ
32. మూడు రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరైన భారతీయులు ఎవరు?
    1) గాంధీజీ, నెహ్రూ
    2) బీఆర్ అంబేద్కర్, మహ్మద్ అలీ జిన్నా
    3) రాజాజీ, గాంధీజీ
    4) ఎవరూ కాదు
33. భారత ప్రభుత్వ చట్టం-1935 ప్రకారం కేంద్రానికి , రాష్ట్రాలకు మధ్య మూడు జాబితాల ఆధారంగా అధికార విభజన చేశారు. కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?
    1) కేంద్ర జాబితా-59, రాష్ట్ర జాబితా-54, ఉమ్మడి జాబితా-36
    2) కేంద్ర జాబితా-58, రాష్ట్ర జాబితా-59, ఉమ్మడి జాబితా-63
    3) కేంద్ర జాబితా-54, రాష్ట్ర జాబితా-59, ఉమ్మడి జాబితా-36
    4) ఏదీకాదు
34. ఆగస్టు ప్రతిపాదన (1940)కి సంబంధించి 'తలుపునకు కొట్టిన మేకులా మృతప్రాయమైంది' అని నెహ్రూ వ్యాఖ్యానించగా, 'రొట్టె ముక్క అడిగితే రాయి ఇచ్చారు' అని ఎవరు బ్రిటీష్ వారి తీరును విమర్శించారు?
    1) గాంధీజీ 2) సుభాష్ చంద్రబోస్
    3) కేటీ షా
    4) జాతీయ కాంగ్రెస్ మహాసభ
35. క్రిప్స్ ప్రతిపాదనలను 'దివాళా తీస్తున్న బ్యాంక్ ముందస్తు తేదీ వేసిన చెక్కు' అని విమర్శించిన వారు ఎవరు?
    1) జవహర్‌లాల్ నెహ్రూ
    2) సుభాష్ చంద్రబోస్
    3) గాంధీజీ
    4) ఎవరూ కాదు

సమాధానాలు

1-3,	2-3,	3-3,	4-2,
5-3,	6-1,	7-2,	8-1,
9-2	10-1	11-4,	12-3,
13-4,	14-1,	15-1,	16-2,
17-1,	18-2,	19-1,	20-2,
21-3,	22-2,	23-1,	24-3,
25-1,	26-3,	27-1,	28-1,
29-2,	30-3,	31-3,	32-2,
33-1,	34-1,	35-3.	